క్లుప్తంగా

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

మాడుగులపల్లి : మండలంలో అర్హులైన రైతులంతా రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సైదానాయక్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తుకు ఆధార్‌కార్డు, నామిని ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులను జత చేసి మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఈ నెల 10 నుంచి ఆగస్టు 5 వరకు దరఖాస్తుకు అవకాశం ఉందని తెలిపారు. అర్హులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ పేర్కొన్నారు.

వేములపల్లి : జూన్ 18 వరకు కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులందరూ రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏఓ రుషేంద్రమణి శనివారం తెలిపారు. 18ఏళ్ల నిండి 60ఏళ్లలోపు వయస్సు కలిగిన రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, సంబంధిత నామిని ఆధార్‌కార్డుతో ఆగస్టు 5లోపు ఏఈఓల వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

15న ప్రజా సంఘాల రాష్ట్ర కమిటీ సమావేశం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : ఈ నెల 15, 16 తేదీల్లో నాగార్జునసాగర్ విజయవిహార్‌లో నిర్వహించే ప్రజా సంఘాల రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశాల కరపత్రాలను ఆ సంఘం నాయకులు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ రైతు సాగు రక్షణ, దేశ ప్రజల ఆహార పోషక భద్రత వంటి ప్రధాన లక్ష్యాలతో నిర్వహించే సమావేశాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు వస్కుల సైదమ్మ, నాయకులు కాశి, మోహన్‌నాయక్, జ్యోతి, వీరన్న, సైదానాయక్, లింగమ్మ, ఆదిలక్ష్మి, కార్తీక్, సత్యం తదితరులున్నారు.

'మీనా'లో ప్లేస్‌మెంట్ డ్రైవ్


ప్లేస్‌మెంట్ సాధించిన విద్యార్థులతో కళాశాల అధ్యాపకులు, సంస్థ ప్రతినిధులు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని మీనా ఇంజనీరింగ్ కళాశాలలో ఈఎంఆర్‌ఐ గ్రీన్ సొల్యూషన్స్ కంపెనీ ఆధ్వర్యంలో శనివారం ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో వివిధ ప్రాంతాల నుంచి 150మంది విద్యార్థులు పాల్గొనగా కంపెనీ ప్రతినిధులు నజీర్, శరీష్, శివారెడ్డిలు నిర్వహించిన మౌఖిక పరీక్ష, గ్రూప్ డిస్కషన్స్ వంటి అంశాల ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేశారు. టాస్క్ అనుసంధానంతో నిర్వహించిన ఈ జాబ్‌మేళాలో 27మందిని ఎంపిక చేసినట్లు ఆ కళాశాల చైర్మన్ ఎండీ.మహమూద్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా గా ప్లేస్‌మెంట్ సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ షహాలాబుతుల్, ప్రిన్సిపాల్ నేతల హరిబాబు అభినందించారు.

ఉద్యోగులకు పీఆర్‌సీ, ఐఆర్ ప్రకటించాలి

మిర్యాలగూడ టౌన్ : ఉద్యోగులకు పీఆర్‌సీ, ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023 జూలైలో నూతన పీఆర్‌సీ అమలు పర్చాల్సి ఉండగా ఆలస్యం కావడంతో ఐఆర్ ప్రకటించి అమలు పరచాలన్నారు. గత పీఆర్‌సి నుంచి రావాల్సిన డీఏ, ఏరియర్ బకాయిలు ఏక మొత్తంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు కిషన్‌నాయక్, లష్కర్‌నాయక్, మక్లానాయక్, శ్రీనునాయక్, సైదానాయక్, గోపినాయక్ తదితరులున్నారు

కాంగ్రెస్‌లోకి వెళ్లనున్న తిరుమలగిరి ఎంపీటీసీ


రాజశేఖర్‌రెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): తిరుమలగిరి మండల ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు, ఎంపీటీసీ పుట్లూరి రాజశేఖరరెడ్డి బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. నేడు మండలంలోని అల్వాల తండాలో జరిగే గిరిజన చైతన్య పాదయాత్రలో ఆయన మాజీ మంత్రి జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోనున్నారు. ఆయన మొదటగా తిరుమలగిరి సర్పంచ్‌గా పోటీ చేసి ఓటమి చెందారు. ఆ తరువాత ఎంపీటీసీ స్థానానికి ఆయన బీఆర్‌ఎస్ పార్టీ నుంచి టికెట్ ఆశించారు. అప్పటి సమీకరణాల వల్ల ఆయనకు బీఆర్‌ఎస్ నుంచి టికెట్ దక్కకపోవడంతో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలుపొందారు. ఆ తరువాత నుంచి ఆయన బీఆర్‌ఎస్‌లో చేరి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు.

పేదల గుండెల్లో వైఎస్సార్ పదిలం

మిర్యాలగూడ టౌన్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి నేటికి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పీసీసీ సభ్యులు పగిడి రామలింగయ్య, చిరుమర్రి కృష్ణయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు అన్నారు. శనివారం పట్టణంలోని బంగారుగడ్డలో స్థానిక కౌన్సిలర్ చిలుకూరి సక్కుబాయమ్మ ఆధ్వర్యంలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, గంధం రామకృష్ణ, క్రికెట్ జానీ, కాంగ్రెస్ పార్టీ వార్డుల ఇన్‌చార్జ్‌లు బల్గూరి శ్రీనివాస్, అబ్దుల్లా, ఉబ్బపల్లి కాశయ్య, రవీందర్‌రెడ్డి, మస్తాన్, జానకిరాంరెడ్డి, ఫర్వేజ్‌ఖాన్, ఇమ్రాన్, మహేష్, బిక్షం, దేవి పాల్గొన్నారు.

మిర్యాలగూడ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి వేడుకలను దామరచర్ల మండలంలోని కల్లెపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేద ప్రజల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కల్లెపల్లి సర్పంచ్ జనార్దన్‌నాయక్, నాయకులు లింగానాయక్, నెహ్రూనాయక్, కొమ్ముదాస్, ఆకారపు గోపాల్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

కొండ్రపోల్‌లో..

దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖరరెడ్డి జయంతిని శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కొండ్రపోల్ గ్రామంలో ఆయన విగ్రహానికి కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్నయాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొర్ర నాగునాయక్, బంటు కిరణ్, ధనావత్ సిద్దునాయక్, సతీష్‌యాదవ్, గురుమూర్తి, మూర య్య, కిషన్ నాయక్, పవన్‌నాయక్, శివనాయక్, వంశీయాదవ్, మస్తాన్, సతీష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ టౌన్: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


కల్లెపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న శంకర్‌నాయక్, తదితరులు

డిండి : మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తా వద్ద శనివారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, మల్లేష్, దినేష్, వెంకటేష్, లక్ష్మణ్, రామకృష్ణ, గౌస్, హరిచంద్, శివ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ జయంతి వేడుకలు

చింతపల్లి : దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు వైఎస్సార్ అభిమానులు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ అభిమానులు పానుగంటి రాము, కోటేశ్, శ్రీరాం, నరేశ్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. టీపీసీసీ సభ్యుడు, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సైదులు, ముత్యాలు, మహేశ్, సర్పంచ్‌లు శ్రీరాములు, రవినాయక్, శంకర్‌నాయక్, రుద్రమ్మశ్రీను, లచ్చిరాంనాయక్, రాకేశ్, వార్డు సభ్యురాలు శోభా, నాయకులు శంకర్‌గౌడ్, జానమ్మ, జగదీశ్, కొర్ర నాగరాజునాయక్, సుమన్, శేఖర్, వెంకన్న, సుక్యానాయక్, వాలు, గిరి, సురేష్, పాక అనీల్, అభిషేక్, అంబేద్కర్ పాల్గొన్నారు.


కొండమల్లేపల్లి : వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు


చింతపల్లిలో పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ అభిమాని


డిండి : నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శం

• ఎమ్మెల్యే రవీంద్రకుమార్


లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

దేవరకొండ : సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శనివారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాలకు చెందిన 86మందికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.24.50లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. ఆపద సమయాల్లో నిరుపేదలను సీఎం సహాయనిధి ఆపన్నహస్తంలా ఆదుకుంటుందన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పేదల చెంతకు రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్‌అలీ, టీవీఎన్ రెడ్డి, దస్రునాయక్, శ్రీశైలం గౌడ్, శేఖర్‌రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, ఇలియాస్‌పటేల్, స్వామినాయక్ పాల్గొన్నారు.

పెంచిన మెస్ చార్జీలను తక్షణమే చెల్లించాలి



అడవిదేవులపల్లి : గిరిజన వసతి గృహాన్ని సందర్శిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

అడవిదేవులపల్లి : పెంచిన మెస్ చార్జీలను తక్షణమే చెల్లించాలని, హాస్టల్‌కు పూర్తి స్థాయిలో ప్రహరీ నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్ అన్నారు. శనివారం ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటీ హాస్టల్‌ను సందర్శించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 5, 6, 7, 8 తరగతి విద్యార్థులకు రూ.950, 9, 10వ తరతగతి విద్యార్థులకు రూ.1050, ఇంటర్మీడియేట్, డిగ్రీ విద్యార్థులకు రూ.1500లతో భోజనం అందిస్తుందని, ఈ మెస్‌చార్జీలతో విద్యార్థులు అర్థాకలితో అలమటిస్తున్నారన్నారు. ఉన్న హాస్టల్‌లో ఆట స్థలం కూడా లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు ఆట స్థలాలు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు శివనాయక్, భాగ్య, మంగ్యా, తరుణ్, శ్రావణి, రాఖీ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

మిర్యాలగూడ టౌన్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంది పార్వతి, సీఐటీయూ పట్టణ నాయకులు మల్లు గౌతమ్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక అర్బన్ ఐసీడీఎస్ కార్యాలయంలో ఈనెల 10న కలెక్టరేట్ వద్ద నిర్వహించే అంగన్‌వాడీ కోర్కెల దినోత్సవం సందర్భంగా చేపట్టనున్న నిరసన కార్యక్రమానికి సహకరించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐసీడీఎస్ బడ్జెట్ పెంచాలని, అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు పెంచాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీని వెంటనే చెల్లించాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో అంగన్‌వాడీ టీచర్లు తూడి అరుణ, బి. నాగమణి, స్వరాజ్యం, రషీదా, సుజాత, సరిత, శ్రీదేవి, రాణి, విజయ, భారతి, ప్రమీల, సైదాబీ, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు చేయూత.. ఆనందాన్నిస్తుంది

త్రిపురారం : పేద కుటుంబాలకు ఆర్థికసాయం చేయడం ఆనందాన్ని కలిగిస్తుందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగా రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొణతాల పల్లి, కంపాల పల్లి, మునగబావి గూడెం, కామరెడ్డి గూడెం,లక్ష్మీ పురం, దుగ్గెపల్లి, కొమటిగూడెం, కంపాసాగర్, త్రిపురారం గ్రామాల్లో అనాథలకు, అనారోగ్యంతో బాధపడుతున్న 36 పేద కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున రూ.2లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి వ్యక్తి సేవా గుణం కలిగిఉండాలని, పేదలకు సేవ చేయుటకు యువత ముందుకురావాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటున్న బుసిరెడ్డి పాండురంగా రెడ్డి సేవలను మరువలేనివని పలువురు అభినందించారు. ముందుగా మండలంలోని కొణతాల పల్లి గ్రామంలో కార్గిల్ యుద్ధ వీరుడు మిట్ట శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కొణతాలపల్లి సర్పంచ్ జొన్నలగడ్డ వెంకట్ రెడ్డి, రమేష్ రెడ్డి, చిమట మట్టయ్య, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మార్తి భారత్ రెడ్డి, అనంత రెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి, గొవ్వ కోటి రెడ్డి, త్రిపురారం మండల ఇన్‌చార్జ్ చిరంజీవి, దిలీప్ రెడ్డి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


వృద్ధుడికి ఆర్థిక సాయం అందజేస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

అర్హులందరికీ పోడు పట్టాలు అందించాలని ధర్నా


దామరచర్లలో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ : అర్హులందరికీ పోడు పట్టాలు అందించాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ధనావత్ సిద్దునాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్నయాదవ్‌లు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ అధికార పార్టీకి చెందిన వారికే పోడు పట్టాలు అందించి అర్హులైన గిరిజనులకు పట్టాలు అందించకపోవడం దారుణమన్నారు. అర్హులందరికీ పోడు పట్టాలు అందిస్తామన్న ప్రభుత్వం గుంట స్థలం కూడా లేని బీఆర్‌ఎస్ నాయకులకు పోడు పట్టాలు ఎలా అందించారని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులైన గిరిజనులందరికీ పోడు పట్టాలు అందించాలని లేనట్లయితే రానున్న రోజుల్లో గిరిజనులు ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగునాయక్, కొమ్ము దాను, వీరబాబు, మంగ్తానాయక్, కిషన్‌నాయక్, దుర్గాప్రసాద్, నెహ్రూనాయక్, పవన్ నాయక్, కొమ్ము దాను, వీరబాబు, రవీందర్ నాయక్, శివనాయక్, వసంత్‌నాయక్, మస్తాన్ నాయక్ పాల్గొన్నారు.

కల్వర్టుల నిర్మాణాలను పూర్తి చేయాలి

వేములపల్లి : బీమారం- సూర్యాపేట రహదారి వెంట అసంపూర్తిగా ఉన్న కల్వర్టుల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండలంలోని రావువారిగూడెం గ్రామ వద్ద అసంపూర్తిగా ఉన్న కల్వర్టు పనులను ఆమె పరిశీలించి మాట్లాడారు. భారీగా గుంతలు ఏర్పడడంతో గతంలో ప్రయాణికులు ప్రమాదాలకు గురై మృతిచెందినట్లు ఆమె అన్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న కల్వర్టుల పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రొండి శ్రీనివాస్, తక్కెళ్లపల్లి ఏసు, సైదులు, నాగయ్య, లింగయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


కల్వర్టులను పరిశీలిస్తున్న వైస్ ఎంపీపీ గోవర్ధని

దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

చందంపేట : నేరెడుగొమ్ము మండలంలోని నుద్దబావి సమీపంలోని బాలాజీ తులసిసాద్ మహారాజ్ దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని శనివారం ఆలయంలో ఘనంగా నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడు బిక్కు బావోజీ ఆధ్వర్యంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అధ్యక్షుడిగా వి.శ్రీను నాయక్, ఉపాధ్యక్షులుగా తావుర్యానాయక్, జాను నాయక్, కోశాధికారిగా పీక్లానాయక్, ప్రధాన కార్యదర్శిగా వి.పాపానాయక్, సహాయ కార్యదర్శులుగా వి.లక్ష్మానాయక్, వి.రమేశ్‌నాయక్‌తో పాటు కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేశారు. అంతకుముందు ఆలయంలో విత్తనాల పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో రూ.3లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు.

అతుకులు.. గతుకులు


గుంతలతో అధ్వానంగా తయారైన రోడ్డు

మాడుగులపల్లి: మండల పరిధిలోని చింతలగూడెం –పూసలపహాడ్ రోడ్డు అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డుపై రాకపోకలు సాగించాలంటే వాహనదారులు నరకయాతన పడుతున్నారు. 4 కిలోమీటర్ల ఈ మెటల్ రోడ్డును ఉమ్మడి రాష్ట్రంలో కిలోమీటర్ మేర బీటీగా మార్చారు. 3 కి.మీటర్లను అలాగే వదిలేయడంతో నాటి నుంచి మరమ్మతులకు నోచక పూర్తిగా ధ్వంసమైంది. వర్షం వస్తే గుంతల్లో నీళ్లు నిలిచి ప్రయాణానికి వీల్లేకుండా తయారవుతోంది. మోకాళ్లోతు గుంతల కారణంగా ద్విచక్ర వాహనదారులు రాత్రివేళ ప్రమాదాల బారినపడుతున్నారు. మండల కేంద్రానికి వెళ్లాలంటే ఇదే దగ్గరి మార్గం కావడంతో వాహనదారులు అధికంగా రాకపోకలు సాగిస్తుంటారు. పంచాయతీరాజ్ అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులకు నిధులు కేటాయించాలని గ్రామస్తులు, స్థానిక రైతులు కోరుతున్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ : గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మాలోతు వినోద్‌నాయక్ అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు మండల కేంద్రంలో చేస్తున్న సమ్మె శనివారం మూడో రోజుకు చేరుకోగా ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దయానంద్, శ్రీరాములు, సైదులు, జహీర్, నాగయ్య, కృష్ణారెడ్డి, జాలమ్మ, మెరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంతో పాటు వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ఎంసీపీఐ యూ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ అన్నారు. గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్, వర్కర్స్ అసోషియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎంపీడీఓ కార్యాలయంలో చేపట్టిన పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు వసుకుల గోపి, నాయకులు కాశి, మోహన్‌నాయక్, వీరన్న, మమత తదితరులున్నారు.

డిండి : గ్రామపంచాయితీ పరిధిలో మల్టీపర్పస్ వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ప్రధానకార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మూడో రోజు కొనసాగిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఆయన వెంట ఆ సంఘం జిల్లా సహాయకార్యదర్శి వెంకటేశ్వర్లు, మండలాధ్యక్షుడు లింగమయ్య కార్మికులు జవహర్‌లాల్, పర్వతాలు, శ్రీను, కృష్ణయ్య, గణేష్, రాములు, రాజు, జంగయ్య, ముత్యాలు, లింగమ్మ, గంగమ్మ, భారతి ఉన్నారు.

దేవరకొండ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర నాయకులు అంజయ్యనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు శనివారం ఆయన సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, వెంకట్రాములు, మల్లయ్య, వీరయ్య, వెంకటయ్య, దేవరాజ్ ఉన్నారు.

నిడమనూరు : సమ్మె చేస్తున్న గ్రామ పంచాతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు కోటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం సమ్మెచేస్తున్న కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సమ్మెలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి రాములు, కోశాధికారి విజయ్, పుల్లయ్య, రామలింగయ్య, క్రాంతి, శ్రీను, శివ, లింగయ్య, వెంకటమ్మ, సైదమ్మ, భాగ్యమ్మ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


మాడుగులపల్లి : మాట్లాడుతున్న జెడ్పీటీసీ పుల్లెంల సైదులు

చింతపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె శనివారం మూడో రోజు కొనసాగింది. సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు యాదయ్య, శ్రీశైలం, అంజయ్య, నర్సమ్మ, లింగమ్మ, యాదమ్మ, భారతమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని జెడ్పీటీసీ పుల్లెంల సైదులు విమర్శించారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు శనివారం కాంగ్రెస్ పార్టీ తరఫున సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎరుకల వెంకన్న, బట్టు మాధవ రెడ్డి, నరేష్, నాగిరెడ్డి, అయ్యప్పరెడ్డి పాల్గొన్నారు.

వేములపల్లి : గ్రామాభివృద్ధి తమవంతుగా పాటుపడుతున్న పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు పుటల్ల దినేష్ అన్నారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మెకు శనివారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పుట్టల మధు, శంకర్, గాలిబ్, రాకేష్, బాషా, రాకేష్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దూదిపాల వేణుధర్‌రెడ్డి , బీఎస్పీ దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రమావత్ రమేశ్ నాయక్‌లు వేర్వేరుగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు యజ్ఞ నారాయణ, కోట్ల సతీష్, నాయకులు గడ్డం శ్రీరాములు, శంకర్‌గౌడ్, నాగరాజు, ప్రవీణ్, బాలునాయక్, గ్యార యాదగిరి, ధర్మపురం శ్రీనివాస్, హరి, సామేల్ ఉన్నారు.

పెద్దవూర : కార్మికులపై ప్రమాదకరమైన మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ చైర్మన్ చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆయన శనివారం సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.మంగారెడ్డి, ఊరె ప్రభాకర్, నాయకులు అంజయ్య, రాజారావు, అంజిరెడ్డి, కృష్ణ, శ్రీను, బిక్షం, వెంకటయ్య, యాదమ్మ, చెన్నారెడ్డి, మధు, పాల్గొన్నారు.


పెద్దవూరలో సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ



డిండి : మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

త్రిపురారం : గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి రైద శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదురుగా కార్మికులు చేపట్టిన సమ్మె మూడవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పాలె సాంబయ్య, మండల అధ్యక్షుడు దేవోజు సురేష్, ముత్తమ్మ, సైదులు, అల్లాడి శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మూడు రోజులుగా నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికుల సమ్మె శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు దీప్లా నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు రంగారెడ్డి, సంఘం నాయకులు వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రావులపాటి సైదులు, నవీన్, ముత్తయ్య, మంగమ్మ, మైబూమా,అచ్చిరెడ్డి పాల్గొన్నారు.

చెట్లతోనే మానవ మనుగడ సాధ్యం


మొక్క నాటుతున్న ఎస్‌ఐ పరమేష్

పెద్దవూర : చెట్లతోనే మానవ మనుగడ సాధ్యమని, ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను చేపట్టాలని ఎస్‌ఐ వచ్చిపాల పరమేష్ అన్నారు. తెలంగాణ హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని గర్నెకుంట గ్రామంలో సర్పంచ్ నడ్డి హాలియమ్మ రామాంజితో కలిసి ఇంటింటికి మొక్కలను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సీహెచ్ వెంకటయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

విభజన హామీలు నెరవేర్చాలి

దేవరకొండ : కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విభజన హామీలు నెరవేర్చాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం దేవరకొండలోని పల్లా పర్వత్ రెడ్డి భవన్‌లో నిర్వహించిన సీపీఐ దేవరకొండ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విభజన చట్టాలను తుంగలో తొక్కిన మోదీ తెలంగాణ గడ్డపై అడుగుపెట్టే నైతిక హక్కు లేదన్నారు. కేంద్రం తెలంగాణపై వివక్ష చూపుతుందని ఆయన ఆరోపించారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో నాయకులు రమావత్ అంజయ్యనాయక్, పల్లా దేవేందర్ రెడ్డి, బొడ్డుపల్లి వెంకటరమణ, ఎండీ.మైనొద్దీన్, తూం బుచ్చిరెడ్డి, పార్లపల్లి కేశవరెడ్డి, పోలె వెంకటయ్య, యాసాని పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.